www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శుక్రవారం
జూలై-17-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 187
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## ఆధారాలు మా చేతిలో ఉన్నాయి

- అబద్ధాలు చెప్పేవారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రామాయంపేట ఫ్లైఓవర్ కోసం మొదటి నుంచి పోరాటం చేసింది బిజెపి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రం ఇచ్చింది ఎంపీ రఘునందన్
- ఆ తర్వాత ఒత్తిడి కారణంగానే డిపి సిద్ధమైంది
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు

3





# కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ కట్టడాల జోరు!

చట్టాలు సైలెంట్..
బిల్డర్లు వైలెంట్

- అమీన్‌పూర్ టీచర్ కాలనీ వెనుక అక్రమాలు
- మామూళ్ల మాయ...గ్రీన్ జోన్ మాయం
- నో పర్మిషన్... ఫుల్ కన్స్ట్రక్షన్
- గ్రీన్ జోన్ మింగేస్తున్నా అడిగే నాథుడే లేడా?
- పాత పర్మిషన్ల ముసుగులో దందా
- టౌన్ ప్లానింగ్ ఏసీపి నిశ్శబ్దం వెనుక అంతర్యమేమిటి?
- ఆకుపచ్చని జోన్లో అక్రమ కాంక్రీట్ వనం
- అధికారుల అలసత్వంతో జోన్ల విధ్వంసం

**ఆమీన్ పూర్, జులై 16 (సిరి న్యూస్):** ఆమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీ వెనకాల పలు సర్వే నంబర్లలో ఉన్న కన్జర్వేషన్ జోన్ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అపార్ట్మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిబంధనల లూపోల్స్ ఉపయోగించి పొందిన పాత భవన అనుమతులను అడ్డుపెట్టుకుని ప్రస్తుతం కన్జర్వేషన్ జోన్ పరిధిలోకి వచ్చినప్పటికీ బిల్డర్ యథేచ్ఛగా పనులు సాగిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ రక్షిత జోన్ గా మారిన తర్వాత ఎలాంటి భారీ శాశ్వత కట్టడాలు చేపట్టడానికి వీల్లేదు. పాత పర్మిషన్లు ఉన్న కూడా పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం ఈ జోన్ లో పనులను తక్షణమే నిలిపివేసే అధికారం జిహెచ్ఎంసి అధికారులకు ఉన్నది. రెవిన్యూ అధికారులు భూమి యొక్క కేటగిరి ల్యాండ్ యూస్ మారకుండా చూడటం, నిషేధిత పరిధిలో పనులు జరుగుతుంటే పంచ నామా నిర్వహించి పనులను ఆపే అధి కారం స్థానిక తహసిల్దార్ కు ఉంటుంది. అయినా అధికారులు ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో బిల్డర్లు రెచ్చిపోతున్నారు.

4



3

## స్టేషన్ మెరిసే ఎస్పీ మనసు మురిసే!

- పనితీరులో జిన్నారం సర్కిల్ నెంబర్ వన్
- పర్యటనలో కొనియాడిన ఎస్పీ
- లాటి పట్టుకున్న చేతులతో స్టేషన్ను నందనవనంగా మార్చేశారు!

**జిన్నారం, జూలై 16 (సిరిన్యూస్):** జిన్నారం పురపాలిక పరిధిలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తనిఖీ చేపట్టారు. నందనవనంగా మారిన ఠానా కేవలం పోలీస్ స్టేషన్'లా కాకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లతో నందనవనంలా తీర్చిదిద్దిన ఆవరణను చూసి ఎస్పీ ఫిదా అయ్యారు.

## శభాష్..తూప్రాన్ పోలీస్!

### 50 కిలోల గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



2

**తూప్రాన్, జులై 16 (సిరి న్యూస్):** తూప్రాన్ పోలీ సులు శభాష్ అనిపించుకునేలా విధి నిర్వహణ చేపట్టారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవ త్సరం అక్టోబర్ 23న నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు హైదరాబాద్ ఫలక్నుమాకు చెందిన జహాంగీర్ ఖాన్ అనే వ్యక్తిని తూప్రాన్ పోలీసులు అరెస్ట్ చేశారు.



## ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే సమావేశాలకు దూరమైతే అభివృద్ధి ఎలా?

### మున్సిపల్ సర్వసభ్య సమావేశాలకు కౌన్సిలర్ల గైర్హాజరుపై ప్రజల్లో చర్చ

- అభివృద్ధి అంశాలపై ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి
- గుమ్మడిదల మున్సిపాలిటీలో అభివృద్ధి ప్రశ్నార్థకం
- 44 అభివృద్ధి అంశాలను చర్చించిన సర్వసభ్య సమావేశం
- 14 మంది ప్రజాప్రతినిధుల గైర్హాజరు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వార్డు ప్రజల డిమాండ్

2

### 50 కిలోల గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్

# శభాష్.. తూప్రాన్ పోలీస్!

తూప్రాన్, జులై 16 (సిరి న్యూస్) : తూప్రాన్ పోలీసులు శభాష్ అనిపించుకునేలా విధి నిర్వహణ చేపట్టారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం అక్టోబర్ 23న నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు హైదరాబాద్ ఫలక్నుమాకు చెందిన జహాంగీర్ ఖాన్ అనే వ్యక్తిని తూప్రాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు గతంలో చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతూ గంజాయి అక్రమ రవాణా విక్రయాలు చేస్తుండగా హైదరాబాద్ కు చెందిన పలువురు సహచరులతో కలిసి నాగ్‌పూర్ నుండి సుమారు 50 కిలోల గంజాయిని కొనుగోలు చేసి కిరాయి కారులో హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నం చేసినట్లు విచారణలో వెల్లడించాడు. గత అక్టోబర్ 22న రాత్రి తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసుల నుండి తప్పించుకోవడానికి కారును వేగంగా టోల్ బారియర్‌ను ఢీకొట్టడంతో కారు బోల్తా పడిన ఘటనలో కొందరు నిందితులు పోలీసులకు చిక్కగా జహాంగీర్ ఖాన్ తో పాటు మరి కొందరు పరారయ్యారు. పరారీలో ఉన్న జహాంగీర్ ఖాన్ ఇటీవల మరో గంజాయి కేసులో జైలుకు వెళ్లి 12 రోజుల క్రితం విడుదలైనట్లు తెలిసింది. మళ్లీ నాగ్‌పూర్ కు వెళ్లి గంజాయి తీసుకురావడానికి వెళుతున్న సమయంలో గురువారం తూప్రాన్ శివారులోని ఓ ధాబా హోటల్ వద్ద పోలీసులు నిందితుడు జహాంగీర్ ఖాన్ ను అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మిగిలిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసును ఛేదించిన తూప్రాన్ పోలీసు బృందాన్ని డీఎస్పీ నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో సీఐ వెంకట రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ గంగరాజు హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య, క్రిష్ణ, సురేష్, రవి, సతీష్ సమర్థవంతంగా పని చేసి నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాసరావు అభినందిస్తూ పోలీస్ శాఖ తరపున తగిన రివార్డు అందిస్తామని చెప్పారు.




# ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే సమావేశాలకు దూరమైతే అభివృద్ధి ఎలా?

- అభివృద్ధి అంశాలపై ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి
- గుమ్మడిదల మున్సిపాలిటీలో అభివృద్ధిపై ప్రశ్నార్థకం
- 44 అభివృద్ధి అంశాలను చర్చించిన సర్వసభ్య సమావేశం
- 14 మంది ప్రజాప్రతినిధుల గైర్హాజరు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వార్డు ప్రజల డిమాండ్
- వ్యక్తిగత విభేదాలకు అభివృద్ధిని బలిచేయొద్దంటూ ప్రజల ఆగ్రహం

**మున్సిపల్ సర్వసభ్య సమావేశాలకు కౌన్సిలర్ల గైర్హాజరుపై ప్రజల్లో చర్చ**



**గుమ్మడిదల, జూలై 16(సిరి న్యూస్):** గ్రామాలు, వార్డుల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సర్వసభ్య సమావేశాలకు ప్రజాప్రతినిధులే గైర్హాజరు కావడం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారనే నమ్మకంతో ఎన్నుకున్న వార్డు కౌన్సిలర్లు కీలక సమావేశాలకు హాజరుకాకపోతే వార్డుల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 22 మంది వార్డు కౌన్సిలర్లను ప్రజలు ఎన్నుకున్నారు. తొలి సమావేశం అనంతరం జరిగిన రెండో సర్వసభ్య సమావేశానికి 22 మంది కౌన్సిలర్లలో కేవలం 8 మంది మాత్రమే హాజరు కాగా, 14 మంది గైర్హాజరయ్యారు. వార్డుల అభివృద్ధికి సంబంధించిన 44 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా, పలువురు సభ్యులు హాజరు కాకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం సభ్యులలో కనీసం మూడింట ఒక వంతు మంది హాజరైతే సమావేశం నిర్వహించవచ్చనే నిబంధనతో సమావేశాన్ని కొనసాగించి అభివృద్ధి ప్రతిపాదనలను ఆమోదించారు.




## సమావేశాలకు గైర్హాజరు... ప్రజల సమస్యలకు ఎవరు జవాబు?

సర్వసభ్య సమావేశం గురించి ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ కొందరు కౌన్సిలర్లు హాజరు కాకపోవడం వెనుక కారణాలేమిటని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి వ్యక్తిగత, రాజకీయ విభేదాలకు ప్రాధాన్యం ఇవ్వడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించి నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేస్తున్నారు. గతంలో గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, దోమడుగు, వీరన్నగూడెం గ్రామపంచాయతీలు పారిశ్రామిక ప్రాంతాలుగా ఉండటంతో పన్నుల రూపంలో అధిక ఆదాయం లభించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అనంతరం ఈ ఐదు గ్రామపంచాయతీలను కలిపి గుమ్మడిదల మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు.

## ప్రజల తీర్పును గౌరవించి అభివృద్ధికి సహకరించాలి

సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా పనిచేసిన వారిలో పలువురు ప్రస్తుతం కౌన్సిలర్లుగా కొనసాగుతున్నారని, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ప్రతి సర్వసభ్య సమావేశానికి హాజరై వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమావేశాలకు గైర్హాజరు కావడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం కావడంతో పాటు ప్రజల ఆశలు నిరాశ చెందే ప్రమాదం ఉందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సర్వసభ్య సమావేశాన్ని మళ్లీ నిర్వహించాలి**

**గుమ్మడిదల పురపాలక సంఘంలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని తిరిగి నిర్వహించాలని సమావేశానికి గైర్హాజరు అయినా 14 మంది వార్డు కౌన్సిలర్లలో 13 మంది జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వసభ్య సమావేశాన్ని మరోసారి నిర్వహిస్తే వార్డుల్లో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్‌ను కోరారు.**

# ఆధారాలు మా చేతిలో ఉన్నాయి

- అబద్ధాలు చెప్పేవారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రామాయంపేట ఫ్లైఓవర్ కోసం మొదటి నుంచి పోరాటం చేసింది బిజెపి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి
- వినతి పత్రం ఇచ్చింది ఎంపీ రఘునందన్.
- ఆ తర్వాత ఒత్తిడి కారణంగానే డిపి సిద్ధమైంది.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు





**రామాయంపేట, జూలై 16( సిరి న్యూస్)** రామాయంపేట ఆద్యగ్రౌండ్ వద్ద జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఫ్లైఓవర్ నిర్మించాలని మొదటి నుంచి నిరంతరం పోరాటం చేసింది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని , మా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతిపత్రం సమర్పించడం, అనంతరం నేషనల్ హైవే అథారిటీపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడం వల్లే ఈ ప్రాజెక్టు ముందుకు వచ్చిందనీ బిజెపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తెలిపారు. 2026 జూన్ 12న డీపీఆర్ సిద్ధమై కేంద్రానికి పంపబడిన అధికారిక పత్రాల కాపీలు మా వద్ద ఉన్నాయి. ఎవరి మాటలను నమ్మాల్సిన అవసరం లేదు. ఆధారాలతో మాట్లాడే సంస్కృతి బీజేపీది. గతంలో ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవే అథారిటీ అధికారులు నిర్మించిన రక్షణ గోడను కొందరు బీఆర్ఎస్ నాయకులు కూల్చివేసిన ఫోటోలు మా వద్ద ఉన్నాయన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలను అడ్డుకున్న దృశ్యాలకు సంబంధించిన ఆధారాలను అవసరమైతే ప్రజల ముందుంచడానికి మేము సిద్దంగా ఉన్నామని, ఇప్పుడు అదే నాయకులు ఫ్లైఓవర్ కోసం తామే పోరాడామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. డీపీఆర్ సిద్ధమై న తర్వాత క్రెడిట్ కోసం రాజకీయ నాటకాలు ఆడటం వల్ల చరిత్ర మారదనీ ,నిజాలు మారవనీ, మా దగ్గర డిపిఆర్ కాఫీ ఉంది.. అధికారిక లేఖలు ఉన్నాయి. ప్రమాదాల నివారణ చర్యలను అడ్డుకున్న ఫోటోలు ఉన్నాయి. ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. అందుకే మేము ధైర్యంగా మాట్లాడుతున్నాం. అంటూ రాగి రాములు అప్పట్లో టిఆర్ఎస్ నాయకులు ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న ఫోటోలను విడుదల చేశారు. ఎవరినీ నిరాధారంగా విమర్శించడం మా లక్ష్యం కాదు. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాల ప్రచారాన్ని మాత్రం ఆధారాలతోనే తిప్పికొడతాం. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రామాయంపేట ప్రజల భద్రత కోసం ఏమి చేసిందో చెప్పాలనీ రాములు సవాల్ విసిరారు. ఇప్పుడు అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాత క్రెడిట్ కోసం పోటీ పడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. రామాయంపేట ప్రజలకు మా హామీ ఒక్కటే. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయ్యే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుంది. అబద్ధాలపై నిజం, ప్రచారంపై ఆధారాలే గెలుస్తాయి. ఈ సందర్భంగా రామాయంపేట ప్రజల తరపున మా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని రాగి రాములు స్పష్టం చేశారు. గతంలో ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవే అథారిటీ రామాయంపేట బైపాస్ వద్ద అడ్డంగా గోడ నిర్మించినప్పుడు బిఆర్ఎస్ నాయకులు ఆ గోడను తొలగిస్తూ అధికారులపై దౌర్జన్యం చేసింది నిజం కాదా అంటూ ఆయన ఫోటోలు విడుదల చేశారు. అందుకే ఈ రోడ్డు ప్రమాదాలకు, ఈ చావులకు కారణం బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు.







# స్టేషన్ మెరిసే ఎస్పీ మనసు మురిసే!

- పనితీరులో జిన్నారం సర్కిల్ నెంబర్ వన్
- పర్యటనలో కొనియాడిన ఎస్పీ
- లాటి పట్టుకున్న చేతులతో స్టేషన్ను నందనవనంగా మార్చేశారు!

**జిన్నారం, జూలై 16 (సిరిన్యూస్):** జిన్నారం పురపాలిక పరిధిలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తనిఖీ చేపట్టారు. నందనవనంగా మారిన ఠానా కేవలం పోలీస్ స్టేషన్' లా కాకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లతో నందనవనంలా తీర్చిదిద్దిన ఆవరణను చూసి ఎస్పీ ఫిదా అయ్యారు. ఫిర్యాదుదారులకు ఇది ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తుందని కొనియాడారు. అంతకు ముందు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి పటాన్చెరు డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం రికార్డు గదులు, పాత ఫైలు ధూళి లేకుండా, అత్యంత ఆధునికంగా కేవలం కొన్ని సెకండ్స్ లోనే ఫైళ్లను గుర్తించేల రికార్డు గదలను పక్కాగా మెయింటైన్ చేస్తున్న విధానాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బందితో మాట్లాడుతూ యువ కానిస్టేబుల్ అన్ని రకాల విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో స్టేషన్ రైటర్లుగా ఎదగాలని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ పోర్టల్, సిడిఆర్ పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైజ్ వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్ పై పూర్తిస్థాయి పట్టు సాధించి నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. విధుల నిర్వహణలో మరింత కష్టపడి పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. శాంతి భద్రతల రక్షనే కాదు పచ్చదనంలోనూ ప్రథమం జిన్నారం పోలీసులపై ప్రశంసల జల్లు కురిపించారు. సీఐ రమణారెడ్డి, ఎస్సై హనుమంతు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ కట్టడాల జోరు!

## చట్టాలు సైలెంట్.. బిల్డర్లు వైలెంట్

- అమీన్‌పూర్ టీచర్ కాలనీ వెనుక అక్రమాలు
- మామూళ్ల మాయ...గ్రీన్ జోన్ మాయం
- నో పర్మిషన్... ఫుల్ కన్స్ట్రక్షన్
- గ్రీన్ జోన్ మింగేస్తున్నా అడిగే నాథుడే లేడా?
- పాత పర్మిషన్ల ముసుగులో దందా
- టౌన్ ప్లానింగ్ ఏసీపీ నిశ్శబ్దం వెనుక అంతర్యమేమిటి?
- ఆకుపచ్చని జోన్లో అక్రమ కాంక్రీట్ వనం
- అధికారుల అలసత్వంతో జోన్ల విధ్వంసం

**ఆమీన్ పూర్, జులై 16 (సిరి న్యూస్)** : ఆమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీ వెనకాల పలు సర్వే నంబర్లలో ఉన్న కన్జర్వేషన్ జోన్ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అపార్ట్మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిబంధనల లూపోల్స్ ఉపయోగించి పొందిన పాత భవన అనుమతులను అడ్డుపెట్టుకుని ప్రస్తుతం కన్జర్వేషన్ జోన్ పరిధిలోకి వచ్చినప్పటికీ బిల్డర్ యధేచ్ఛగా పనులు సాగిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ రక్షిత జోన్ గా మారిన తర్వాత ఎలాంటి భారీ శాశ్వత కట్టడాలు చేపట్టడానికి వీల్లేదు. పాత పర్మిషన్లు ఉ న్న కూడా పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం ఈ జోన్ లో పనులను తక్షణమే నిలిపివేసే అధికారం జిహె చ్ఎంసి అధికారులకు ఉన్నది. రెవిన్యూ అధికారులు భూమి యొక్క కేటగిరి ల్యాండ్ యూస్ మారకుండా చూడటం,నిషేధిత పరిధిలో పనులు జరుగుతుంటే పంచ నామా నిర్వహించి పనులను ఆపే అధి కారం స్థానిక తహసిల్దార్ కు ఉం టుం ది. అయినా అధికారులు ఎవ్వ రూ పట్టించుకోకపోవడంతో బిల్డర్లు రెచ్చిపోతున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ జోన్ గా ప్రకటించిన ప్రాం తంలో ఎ లాంటి పాత మున్సిపల్ పర్మిషన్లు ఉన్నా పర్యావరణ పరిరక్షణ చట్టాల ముందు పాత పర్మిషన్లను రద్దు చేయా ల్సి ఉం టుంది. కానీ ఇక్కడ అధికారులు మా త్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### పరిమిత అనుమతులు మాత్రమే సాధ్యం

ఈ జోన్ లో కేవలం వ్యవసాయ అనుబంధ పనులు, ఫార్మ్ హౌస్, గ్రీన్ హౌస్, పౌల్ట్రీ, డైరీ ఫార్మ్, లేదా పర్యావరణహిత ప్రాజెక్టులకు మాత్రమే హెచ్ఎండిఏ నిబంధన ప్రకారం పరిమితంగా అనుమతులు జారీ చేస్తుంది. అది కూడా కేవలం నిర్ణీత విస్తీర్ణంలో అతి తక్కువ ఎత్తు ఉన్న కట్టడాలకే పరిమితం. అయితే కేవలం రికార్డుల్లో మాత్రమే అది గ్రీన్ జోన్ గా కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో నిబంధనలను బూడిదలు పోసిన పన్నీరు చేస్తూ బహుళ అంతస్తులు లేస్తున్నాయి. కళ్ళముందే భారీ కట్టడాలు వెలుస్తున్న కనీసం నోటీసులు జారీ చేసే అధికారి కూడా లేకుండా పోయారు. దీని వెనక భారీ స్థాయిలో మామూళ్ల మాయాజాలం నడుస్తోంది. స్థానిక అధికారుల అండదండలతోనే ఈ కన్జర్వేషన్ భూముల కబ్జా దందా సాగుతోందని ఉన్నతాధికారులు, హైడ్రా బృందం తక్షణమే రంగంలోకి దిగి ఈ అక్రమ కట్టడాలను నిర్మాణ దశలోనే ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

